# విశాలాంధ్ర గోదావరి జిల్లా
## ఏలూరు, పశ్చిమగోదావరి

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో

## రామోజీరావుకు మీడియా నాయకుల నివాళులు

**విశాలాంధ్ర - భీమవరం :** తెలుగు పత్రికా రంగానికి, తెలుగు భాష అభివృద్ధికి రామోజీరావు చేసిన కృషి వలనే ఈ రంగంలో లక్షల మంది ఉపాధి పొందుతున్నారని పలువురు సీనియర్ జర్నలిస్టులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో రామోజీరావు సంతాప సభ నిర్వహించారు. ఆయన మరణానికి నివాళులర్పించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు వి.సత్య సాయి బాబా మాట్లాడుతూ జర్నలిజాన్ని ఒక విలువలతో కూడిన విధానంలో ఆయన నడిపించారని, ఎంతోమంది జర్నలిస్టులు ఆయన పత్రిక ద్వారా ఉపాధి పొందాలని పేర్కొన్నారు. తాను 1988 నుంచి కొన్ని ఏళ్ల పాటు ఈనాడులో రిపోర్టర్‌గా పనిచేసినప్పుడు రామోజీరావు గారితో మాట్లాడే అవకాశం లభించిందని గుర్తు చేసుకున్నారు. పత్రికతో పాటు టీవీ ఇతర వ్యాపార రంగాల్లో ఒక మహా సామ్రాజ్యాన్ని నిర్మించాలని, ఆయన మరణం పత్రిక తంగానికి తీరని లోటు అని నివాళులర్పించారు. భీమవరం ఏరియా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కేవీ ప్రసాద్ మాట్లాడుతూ ఈనాడు పత్రిక ద్వారా తెలుగు భాషకు గొప్ప విలువను తీసుకొచ్చిన రామోజీరావు ఎన్నో ప్రయోగాలు చేసి విజయం సాధించారని అన్నారు. తాను కూడా1987 ఈనాడులో కొంతకాలం వార్తలు రాసి, ఇతర పత్రికలు మారానని మళ్లీ 2,000 ఒకటి నుంచి కొన్ని ఏళ్ల పాటు ఈనాడులో రిపోర్టర్‌గా పని చేసినప్పుడు జర్నలిజం స్కూలులో కొన్ని రోజులు శిక్షణ పొందనన్నారు. అప్పుడు రామోజీ ఫిలిం సిటీలో చదివిన కొటేషన్ 'మార్పు సహజం' అని అన్ని ప్రాంతాల్లోనూ కనిపించిందన్నారు. అంటే మనిషిలో మార్పు ద్వారానే పురోగతి సాధ్యపడుతుందని ఆయన నిరూపించారని అన్నారు. పత్రికా రంగానికి ఆయన మరణం తీరని లోటు అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కే.ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిజం ద్వారా రామోజీరావు అనేక సమస్యలు పరిష్కారంతోపాటు వ్యవస్థను సరిదిద్దే కార్యక్రమం నిర్వహించడంలో విజయవంతం అయ్యారన్నారు. తెలుగు భాష, భాషలో తప్పిదాలను బాగా ఎత్తి చూపుతూ పత్రిక ద్వారా తెలుగు అభివృద్ధికి చేసిన కృషిని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కమ్మిల హనుమంతరావు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు నూకల సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు వి.నాగేశ్వర లింగమూర్తి, తూర్పాటి అయ్యప్ప స్వామి, నిమ్మల ఆది, అయ్యప్ప, సురేష్, పండు, కడలి నాగ వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మూడవరోజు కొనసాగుతున్న నిరసన

**విశాలాంధ్ర - గణపవరం :** పశ్చిమగోదావరి జిల్లా గణపవరం (సరిపల్లె) గ్రామంలో గత 11 సంవత్సరాలుగా సిపిఎఫ్ ప్రైవేట్ లిమిటెడ్ ఫీడ్ మిల్లు చేపలు, రొయ్యలు మేతల తయారీ పరిశ్రమ థాయిలాండ్ దేశానికి చెందిన కంపెనీ బారి లాభాలతో ఫ్యాక్టరీని నడిపారు. కానీ నాడు భారతదేశ వ్యాప్తంగా ఉన్న ఫ్యాక్టరీలు లాభాల బాటలో నడుస్తున్నాయి గణపవరం (సరిపల్లె) గ్రామంలో ఉన్న ఫ్యాక్టరీ మాత్రం నష్టాల్లో ఉందని యాజమాన్యం సాకు ను చూపించి గణపవరం ఫ్యాక్టరీని థాయిలాండ్ యాజమాన్యం మూసి వేయడం జరిగింది. అందులో పని చేసే ఉద్యోగులు కార్మికులు తమకు న్యాయం చేయాలని కోరుతూ రెండో రోజు అయిన ఆదివారం మూడో రోజు నిరసన కార్యక్రమం కొనసాగింది. ఇప్పటికైనా యాజమాన్యం మొండి వైఖరి మానుకుని ఉద్యోగులకు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి వారికి తగు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను కోరారు. ఫ్యాక్టరీ లో పనిచేసే ఉద్యోగులు కార్మికులు కుటుంబాలు ఫ్యాక్టరీ మూసివేయడంతో రోడ్డున పడ్డామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఫ్యాక్టరీ యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పేద విద్యార్థులకు కోలా ట్రస్ట్ సహాయం

**విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం :** పేద విద్యార్థులకు తాడేపల్లి గూడెం కోలా రోహిణి గంగాధర్ ఫౌండేషన్ రూ.1 లక్ష 17 వేల సహాయాన్ని ఆదివారం అందించారు. పేద విద్యార్థులతో పాటు అనారోగ్యంతో ఉన్నవారికి మందులు నిమిత్తం ఆర్థిక సహకారం అందించారు. స్థానిక సిపాయి పేటలో కోలా రోహిణి గంగాధర్ ఫౌండేషన్ కార్యాలయంలో ఆదివారం ఈ సహాయాన్ని విద్యార్థులకు రోగులకు

అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ రాజన్ సుభాషిణి సెక్రటరీ రాజన్, పుర ప్రముఖులు తాతా శ్రీనివాసరావు, అంబటి కృష్ణ, వట్టి బుజ్జి, గంగుల వెంకటరత్నం, కలిగొట్ల వెంకట సుబ్బారావు, ప్రతి జానకి రామయ్య, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు కాలేజీ ఫీజు హాస్టల్ ఫీస్‌తో పాటు రోగులకు ఆర్థిక సహకారాన్ని అందించారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాజశ్యామల యాగం

**విశాలాంధ్ర - ముదినేపల్లి :** రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని డాక్టర్ అంబుల మనోజ్ కుమార్తె అమరావతి మాజీ అంబాసిడర్, వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి ముదినేపల్లిలో దిగ్విజయ రాజశ్యామల యాగం నిర్వహించారు.

ఈ సందర్భంగా వైష్ణవి మాట్లాడుతూ ముఖ్యంగా హిందూ మత పరిరక్షణ, అమరావతినే ఆంధ్రప్రదేశ్ రాజధానిగా నిర్మించాలని, రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రహదారుల వ్యవస్థ మెరుగు పరచాలని, పరిశ్రమలు రాష్ట్రానికి తిరిగిరావాలని, యువత మాదకద్రవ్యాల నుండి విమోచింపబడి విద్యను పెంచేలా అనేక యూనివర్సిటీలు తీసుకు వచ్చేందుకు ఈ యాగం నిర్వహించామన్నారు. చంద్రబాబు నాయుడు, నరేంద్ర మోడీ, పవన్ కళ్యాణ్‌ల కృషి సహకారంతోనే అమలుకు సాధ్యమన్నారు. నా వంతు బాధ్యతగా రాజధాని నిర్మాణానికి ఎకరం పొలం అమ్మి రూ.25 లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు తెలిపారు.

# శరణు... శరణు...

- టీడీపీ ఎమ్మెల్యేల వద్దకు క్యూ కడుతున్న అధికారులు
- అడ్డగోలుగా వ్యవహరించిన వారిలో వణుకు

**విశాలాంధ్ర - బ్యూరో ఏలూరు :** గతంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా అత్యధిక ప్రాంతాలలో నేతలు ప్రత్యర్థులుగానే రాజకీయాలు నడిపేవారు. అయితే 2019లో జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత అందుకు పూర్తి విరుద్ధంగా పాలన సాగింది. కీలకమైన రెవెన్యూ, పోలీస్ శాఖలతో పాటు ఇతర అన్ని శాఖల అధికారులను తమ చెప్పు చేతలలో పెట్టుకుని పాలన అంతా నడిపారు. అవినీతి, అరాచకం తప్ప అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం పట్టించుకోకుండా వైసీపీ నేతలు ఇష్టారీతిన వ్యవహరించారు. అధికార యంత్రాంగం కూడా వారికి జీహుజూర్ అంటూ పని చేసింది. న్యాయబద్ధమైన పనులు కూడా సామాన్యులకు చేయకుండా నేతల సిఫారసుల మేరకే ప్రాధాన్యం ఇచ్చింది. ఇక వైసీపీలోని ద్వితీయ శ్రేణిగా గుర్తింపు ఉన్న అనేక మంది అక్రమ సంపాదనతో చెలరేగిపోయారు. ప్రతిపక్ష తెదేపా క్యాడర్, సానుభూతి పరులను ఆర్థికంగా ఇబ్బంది పెట్టడంతో పాటు పెద్ద ఎత్తున దాడులకు తెగబడటం ద్వారా వైసిపి అధినాయకత్వం మెప్పు పొందే ప్రయత్నం చేశారు. అయితే వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడుతూ ప్రజానీకం తాజా ఎన్నికలలో ఏకపక్ష తీర్పు ఇవ్వడంతో పాటు అటు వైసీపీ నేతలు, ఇటు వారి ఆగడాలకు వంద పాడిన అధికారులు, ఇతర ఉద్యోగులు ఖంగుతిన్నారు. తమ పార్టీ ముఖ్య నేతలు నడిచిన బాటల్లో ప్రస్తుతం గెలుపొందిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఇతర నేతలు తమకు ఇబ్బందులు తప్పదన్న ఆందోళన వారిలో అధికంగా వ్యక్తం అవుతుంది.

**టచ్‌లోకి కార్పొరేటర్లు, కౌన్సిలర్లు**

మేయర్, చైర్మన్ పదవులను కాపాడుకునేందుకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ఆపసోపాలు పడుతున్నారు. ఏలూరు నగర కార్పొరేషన్‌లో ఇప్పటికే 30 మంది కార్పొరేటర్లు టిడిపి నేతలకు టచ్‌లోకి వెళ్లినట్లు సమాచారం. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని మున్సిపాలిటీలలో కౌన్సిలర్లు కూడా టిడిపితో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసింది. ఇక జిల్లాలో ఆందోళన చెందుతున్న వైసిపి ద్వితీయ శ్రేణి నాయకులకు ఆ పార్టీ ముఖ్య నాయకులు భరోసా ఇచ్చే పరిస్థితి కనిపించకపోవడమేకాక, గతంలో హడావుడి చేసిన వారిని కాస్తంత జాగ్రత్త తీసుకోవాలని సూచించినట్లు తెలుస్తోంది. దీంతో అతి చేసిన వారంతా కొంతకాలం పొరుగు ప్రాంతాలకు వెళ్లడం మంచిదన్న భావనలో ఉన్నారు. మరికొంతమంది పరిస్థితులకు అనుగుణంగా వైసీపీకి పని చేసాం తప్ప మాకేమి వైరం లేదని అంటున్నారు. ద్వితీయ శ్రేణి నేతలు ప్రత్యేకించి ఎన్నికలవేళ వైసిపిని వీడి టిడిపిలో చేరిన వారిని ఆదుకోవాలని కోరుతున్నట్లు సమాచారం.

**జిల్లాను వదిలి వెళ్ళిన ముఖ్య నేతలు....**

తాజా ఎన్నికలలో వైసీపీ ఘోరంగా పరాజయం పాలయ్యింది. వైసిపి పాలనలో అత్యంత కీలక నేతలుగా మెలిగిన మంత్రులు, నేతలు ఓట్ల లెక్కింపు నాలుగో వంతు కూడా పూర్తికాకముందే ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోయారు. పోటీ చేసి పరాజయం పాలై జిల్లా వదిలి వెళ్ళిన వైసిపి ముఖ్య నేతలు, మంత్రులు కార్యాలయాలు సైతం ఖాళీ చేసి అడ్రస్ లేకుండా వెళ్లడం ఆ పార్టీ ద్వితీయ శ్రేణి నేతలలో, వారికి అండగా నిలిచిన అధికారులలో తీవ్రల ఆందోళన నెలకొంది. అతిగా వ్యవహరించిన కొందరు ఇప్పటికే జిల్లా వదిలి వెళ్ళిపోయారు. రాజకీయంగా ఇబ్బందులు పడతామని ఆందోళన చెందుతున్న మిగిలిన వైసిపి ద్వితీయ శ్రేణి నాయకులు జిల్లాలోని ఆయా నియోజకవర్గాలలో ఏదో ఒక రకంగా టిడిపి నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. గత మూడు రోజులుగా ఆ ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

**ప్రసన్నం చేసుకునేందుకు పాట్లు....**

జిల్లా, మండల స్థాయి కీలక అధికారులు పోస్టింగుల కోసం టిడిపి ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలను కలుస్తున్నారు. ఎన్నికల సమయంలో రెవిన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు పొరుగు జిల్లాలకు వెళ్లారు. వారంతా తిరిగి ఈ నెలలో జిల్లాకు రానుండగా.. మంచి పోస్టింగ్ కోసం గతంలో పరిచయము ఉన్న నేతల ద్వారా ఎమ్మెల్యేలను కలుస్తున్నారు. నిన్న మొన్నటి వరకు ముఖ్యనేతల ఫోన్లకు స్పందించని స్థానిక అధికారులు ఏదోరకంగా ఇప్పుడు ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో జిల్లా అంతటా టిడిపి ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతల ఇళ్ల వద్ద మూడు రోజులుగా వివిధ స్థాయి అధికారులు, ఉద్యోగులు వారికి సిఫారసులు చేసే వారితో రద్దీ వాతావరణం కనిపిస్తోంది.అదే సమయంలో వైసీపీ నేతల కన్నా మిన్నగా పార్టీకి అనుకూలంగా పనిచేసిన అధికారులు, ఉద్యోగులు మాత్రం తమకు ఏ రకమైన ఇబ్బందులు ఎదురవుతాయో అని ఆందోళనలో ఉన్నారు.

# కళాకారుల బకాయిలు చెల్లించండి

**విశాలాంధ్ర - కామవరపుకోట :** ప్రజానాట్య మండలి కళాకారులకు చెల్లించాల్సిన బకాయిలు తక్షణం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి ఏలూరు జిల్లా కన్వీనర్ టీవీఎస్ రాజు నూతనంగా కొలువు తీరబోయే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2014 నుండి 2019 సంవత్సరం వరకు గత తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం కళాకారుల ద్వారా నాటి ప్రభుత్వం ప్రచార జాత నిర్వహించిందన్నారు. జన్మభూమి గ్రామ సభలో నగర దర్శని గ్రామదర్శిని తదితర వేదికలపై ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో గల పదుల సంఖ్యలో కళాబృందాలు బుర్రకథలు, వీధి నాటికలు ప్రదర్శించి సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం కళా ప్రదర్శనలు నిర్వహించారన్నారు. అందుకు వారికి రావలసిన ఆర్థిక పారితోషకం నాటి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్నారు. నాడు ప్రదర్శనకి కళాకారులు భార్యల మండలం పుస్తెలు

తనఖా పెట్టి, వడ్డీలకు అప్పు తెచ్చి నేటికీ వడ్డీని చెల్లించలేక ఆర్థికంగా నలిగిపోతున్నారు. వైసిపి అధికారం వచ్చాక అనేక సార్లు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని, ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని నాటి సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్కే రోజాని, కళాకారుల ప్రతినిధి బృందాలు పలుసార్లు కలిసి వారి వేదన వినిపిస్తే నాటి ప్రభుత్వ పెద్దలు చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లుగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు దేశం ప్రభుత్వంలో నిర్వహించిన కళాకారులకు రావలసిన ఆర్థిక బకాయిలను తిరిగి మళ్లీ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు కళాకారులకు రావలసిన బకాయిలను చెల్లించి వారి ఆకలి మంటలను తీర్చాల్సిందిగా ఏపీ ప్రజానాట్యమండలి ఏలూరు జిల్లా కన్వీనర్ టీవీఎస్ రాజు ఏపీ ప్రజా నాట్యమండలి సీనియర్ బ్రదర్ కళాకారులు ఉమ్మడి గోదావరి జిల్లాలు గౌరవాధ్యక్షుడు సబ్బి కనకారావు ముఖ్యమంత్రి చంద్రబాబ నాయుడుకు విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత కళాకారులంతా తిరిగి మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే తమకు రావలసిన బకాయిలు వస్తాయని ఆశాభావంతో కళాకారులు తెలుగుదేశం పార్టీ విజయాన్ని కాంక్షిస్తూ తమకు తామే కొందరు కళాకారులు తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ప్రచారాలను నిర్వహించారన్నారు. చంద్రబాబు కళాకారుల పట్ల సానుభూతితో వారికి రావలసిన ఆర్థిక బకాయిలను చెల్లించాలని కోరారు. ఆర్థిక ఇబ్బందులతో ఆకలి బాధలతో అల్లాడుతున్న రంగస్థలం కళాకారులను ఆదుకోవాలని ఏపీ ప్రజానాట్యమనలి ఏలూరు జిల్లా శాఖ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుందన్నారు.

## నేటి నుంచి జోసా కౌన్సెలింగ్

### ఏపి నిట్‌లోనే సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కేంద్రం

**విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం :** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపి నిట్)లోని 8 కోర్సులకుగాను 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి 480 సీట్లు ఉన్నాయని, ఇందులో 50 శాతం సీట్లను రాష్ట్ర విద్యార్థులతోను, మిగిలిన సీట్లను ఇతర రాష్ట్రాల విద్యార్థులతోను జోసా కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయనున్నారని నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి తెలిపారు. ఈనెల 10 నుంచి జోసా కౌన్సెలింగ్ ప్రారంభం కానుందని, విద్యార్థులు ఆన్ లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని, తమకు నచ్చిన కోర్సులకు ఆప్షన్లు ఇచ్చుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ ఐదు జోసా, రెండు ప్రత్యేక రౌండ్ల ద్వారా ముగియనుందన్నారు. అయితే ఏపీ నిట్‌లోని మొత్తం 480 సీట్లుకు అలాట్‌మెంట్ పొందిన విద్యారుల కోసం గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఏపీ నిట్ ప్రాంగణానికి వచ్చి తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం ప్రాంగణంలో ప్రత్యేక కేంద్రాన్ని సిద్ధం చేశామని వివరించారు.

## ఎమ్మెల్యే రోషన్‌కు పీఠాధిపతి ఆశీస్సులు

**విశాలాంధ్ర - లింగపాలెం :** చింతలపూడి ఎమ్మెల్యేగా విజయం సాధించిన సొంగా రోషన్ కుమార్ మంచి పాలకునిగా ప్రజలకు సేవలు అందించాలంటూ ఆర్ సీఎం సంస్థల పీఠాధిపతులు పొలిమేర జయరావు కోరారు.ఎమ్మెల్యేను దీవిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రోషన్ విజయం దేవుని సంకల్పం అంటూ దీవించారు. ఎమ్మెల్యేగా ఆదర్శవంతమైన పాలన అందించాలంటూ కోరారు. పేదలకు అండగా నిలవాలని తెలిపారు.

# ఎన్నికల హామీలను నెరవేర్చాలి : అంకెం సీతారామ్

**విశాలాంధ్ర - భీమవరం :** ఇండియా కూటమి బలోపేతం కావడానికి కృషి చేసిన ప్రజానీకానికి, కార్యకర్తలకు భీమవరం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి అంకెం సీతారామ్ ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని, విభజ హామీలను సాధించాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదలచెయ్యాలని, కడప ఉక్కును సాధించాలని, విశాఖ రైల్వే జోన్ తీసుకురావాలని, అమరావతిని పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భీమవరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలని, యనమదుర్రు వంతెనలకు అప్రోచ్ రోడ్లు నిర్మించాలని, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, టిడ్కో గృహాలను లబ్దిదారులకు వెంటనే పంపిణీ చేయాలని, వ్యవసాయ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు అండగా నిలబడాలి ఆయన కోరారు. ఎన్నికల్లో సేవలందించిన సిపిఐ, సిపిఎం పార్టీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నేతలకు ప్రతి ఓటర్‌కి

కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం నియోజవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు. గత 2019 ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి గట్టి పోటీ ఇవ్వడం రానున్న రోజుల్లో కాంగ్రెస్ మరింత బలోపేతం కావడానికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సోడదాసి సెల్వియా మాట్లాడుతూ ఈ సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ బలోపేతం కావడానికి కృషిచేసిన ప్రతి ఒక్క ఓటర్‌కి ధన్యవాదాలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ నాయకులు బోనం రవికుమార్ మాట్లాడుతూ 2019లో పోలిస్తే ఈ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ మరింత బలోపేతం కావడానికి తమ వంతు కృషి చేసిన పార్టీ నాయకులకి కార్యకర్తలకి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోము నాగ కేశవ్ బాబు, జిల్లా స్టూడెంట్ అధ్యక్షులు చింతగుంట మహేష్, భీమవరం యూత్ పట్టణ అధ్యక్షులు బోనం రవికుమార్, ఎవి రామరాజు, నల్లి రాజేష్ కుమార్, పి.వి.దుర్గారావు, బి.గౌరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చిర్రి బాలరాజు విజయోత్సవ ర్యాలీ

**విశాలాంధ్ర - కొయ్యలగూడెం :** పోలవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ అభ్యర్థి చిర్రి బాలరాజు గెలుపొందడంతో మండలంలో సరిపల్లి, కొత్తూరు గ్రామాలలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట వీర వెంకట సత్యనారాయణ (రవి) ఆధ్వర్యంలో జనసేన, టిడిపి నాయకులు కార్యకర్తలతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పోలవరం నియోజకవర్గంలో అత్యధిక ఓట్ల మెజార్టీ కొయ్యలగూడెం మండలం నుండి వచ్చిందని ఓటర్లు అందరికీ రవి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి శాసనసభ్యులు వారు సిద్ధంగా ఉన్నారని రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్, నక్క బాబి, జనసేన, తెలుగుదేశం పార్టీల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన లాసెట్ పరీక్ష

**విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం:** రాష్ట్రంలోని న్యాయ కళాశాలలలో ప్రవేశానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ప్రవేశ

పరీక్ష లాసెట్ ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా తాడేపల్లి గూడెం శ్రీవాసవి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 250 మందికి, 205 మంది పరీక్షకు హాజరు అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకరరావు తెలిపారు. పరీక్షా కేంద్రం కోఆర్డినేటర్ నటరాజ్, సిస్టమ్ అడ్మిన్ కొల్లా సురేష్, టి.సి.ఎస్ ప్రతినిధులు పరీక్షా నిర్వహణను పర్యవేక్షించారు.

ఎమ్మెల్యే బడేటి చంటికి

## మున్సిపల్ వర్కర్స్ యూనియన్ శుభాకాంక్షలు

**విశాలాంధ్ర - ఏలూరు :** ఏలూరు శాసనసభ్యులుగా ఎన్నికైన బడేటి చంటిని ఏపి మున్సిపల్ వర్కర్స్ యూని యన్ (ఏఐటీయూసీ) నాయకులు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడుతున్న సందర్భంగా మున్సిపల్ కార్మికులుగా మీ సమస్యలు ఏమన్నా ఉంటే నా దృష్టికి తీసుకొని వస్తే ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం చేస్తానని తెలిపారు. మీరు తొందరపడి ఎటువంటి ఆందోళనలు చేయవద్దని ఆయన కోరారు. చంటిని కలిసి అభినందించిన వారిలో ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు, ఏలూరు నగరపాలక సంస్థ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు దొడ్డిగర్ల నాగబాబు, యలగాడ శివకుమార్, ఇంటి అశోక్, అంతరాజు లీలా ప్రసాద్, గంట జానకిరామ్, డి.రవీంద్ర, కిలారి వెంకన్నబాబు, మాడుగుల జగదీష్, గోవాడ మల్లేశ్వరరావు, తంగెళ్ల ఉమా, బంగారు రవణమ్మ, అంతరాజు ఉమా తదితరులు ఉన్నారు.

## విగ్రహాలకు పాలభిషేకం

**విశాలాంధ్ర - కైకలూరు :** సార్వత్రిక ఎన్ని కల్లో భాగంగా కైకలూరు తహ సీల్దారు కార్యా లయ ఆవరణలో పట్టణ తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత తెలుగు వారి ఆత్మగౌరవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు, లోక్‌సభ మాజీ స్పీకర్ జి.యమ్.సి బాలయోగి, విగ్రహాలకు ముసుగు తీసి పాలాభిషేకం చేసి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పటీసీ, నియోజకవర్గ టిడిపి కో-కన్వీనర్ బొమ్మనబోయిన విజయలక్ష్మీ, జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కె.కె.బాబు, పట్టణ అధ్యక్షులు యమ్.డి.జానీ, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి.రాధకృష్ణ, జిల్లా టిడిపి రజక సాధికారిక డైరెక్టర్ కంచర్ల రామకృష్ణ, మండల టిడిపి ఉపాధ్యక్షులు యమ్.డి.ఉస్మాన్, ముంగర మయూరి, పెచ్చెట్టి శ్యామలరావు, నంగెడ్డ పవన్ పాల్గొన్నారు.

## మనస్తాపంతో వైసీపీ అభిమాని ఆత్మహత్య

**విశాలాంధ్ర - టి.నరసాపురం :** రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమికి మనస్తాపంతో వైసిపి అభిమాని గుర్రం శ్రీనివాస్ (24) ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన సంఘటన మండలంలోని పుట్రేపు గ్రామంలో ఆదివారం వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పుట్రేపు గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాస్ వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వైసీపీ అభిమానిగా ఉన్న శ్రీనివాస్ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘోర ఓటమి పాలవ్వడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగులు మందు

తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే శ్రీనివాస్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని బంధువులు తెలిపారు. మృతునికి బార్య ముగ్గురు చిన్నారులు ఉన్నారు. శ్రీనివాస్‌కు భార్య, ముగ్గురు చిన్నారులు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పెచ్చులూడి పడిపోతున్న సమగ్ర శిక్షా భవనం

**విశాలాంధ్ర - ఏలూరు :** స్థానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయ ఆవరణలోని సమగ్ర శిక్షా భవనం శిధిలావస్థకు చేరుకుంది. ఏడాదికాలంలో సమగ్ర శిక్షా భవనం మొదటి అంతస్తులోని మీటింగ్ హాల్లో దశలవారీగా స్లాబ్ పెచ్చులూడి సగభాగం పైన పడిపోయింది. స్లాబ్ వాన నీటికి తడిసి, నాని పోయి నీళ్లు పైనుంచి కిందకి లీకై పెచ్చులూడి కింద పడిపోయింది. స్లాబ్‌లో మొత్తం ఐరన్ ఊచలు బయటకు కనిపిస్తున్నాయి. ఇక ఇప్పుడు తాజాగా రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి మొదటి అంతస్తులోని మెట్ల వద్ద కారిడార్ కూడా కూలిపోయింది. పట్టపగలు స్లాబ్ ఉన్నట్టుండి ఇలా పెచ్చులూడి గట్టి శబ్దాలతో కూలిపోతుండడంతో గ్రౌండ్ ఫ్లోర్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు భయపడి బయటకు పరుగులు తీశారు. ఇప్పటికే ఈ విషయాన్ని తొలిమార్లు సిబ్బంది అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేకపోయిందని అంటున్నారు. అయితే ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు మొదటి అంతస్తులు అని సమావేశ మందిరానికి తాళాలు వేశారు. మేడపైకి ఎవరు వెళ్లకుండా కాపలా పెట్టారు. సుమారు రెండు దశాబ్దాల క్రితం అప్పటి కలెక్టర్ పూనం మాల కొండయ్య, డీఈవో చాగంటి వెంకటేశ్వరరావులు ఈ భవనానికి శంకుస్థాపన చేశారు. తర్వాత కాలంలో ఈ నిర్మాణాన్ని పూర్తి చేశారు. సమగ్ర శిక్ష భవన నిర్మాణానికి మరమ్మతులు చేయడానికి నిధుల కొరత ఉన్నట్లు సిబ్బంది అంటున్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో జోక్యం చేసుకొని భవనానికి రక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## బెట్టింగుకు నిండు ప్రాణం బలి

**విశాలాంధ్ర - నూజివీడు :** రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీల గెలుపు ఓటముల పై కాసిన పందాలకు ఓ నిండు ప్రాణం బలైంది. నూజివీడు మండలం తూర్పు దిగవల్లి గ్రామ సర్పంచ్ భర్త, వైఎస్ఆర్సిపి నాయకుడు జగ్గవరపు వేణు గోపాల్‌రెడ్డి ఆదివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉండడం ఈ ప్రాంతంలో సంచలనం రేకెత్తించింది. ఈ మృతికి సంబంధించి పలు వాదనలు వినవస్తున్నాయి. రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో సుమారు 30 కోట్ల వరకు

ఎన్నికల ఫలితాల బెట్టింగ్‌కు మధ్యవర్తిగా వేణుగోపాల్ రెడ్డి ఉన్నట్లు వాదనలు వస్తున్నాయి. అయితే ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుండి వేణుగోపాల్ రెడ్డి కుటుంబం ఇంటికి తాళం వేసి పరారీలో ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఎన్నికల ఫలితాలు వచ్చినప్పుడు నుంచి వేణుగోపాల్ రెడ్డి దగ్గర పందాలు కాసిన వ్యక్తులు వేణుగోపాల్ రెడ్డి ఆచూకీ లేకపోవడంతో రెండు రోజుల క్రితం పందెం రాయుళ్లు వేణుగోపాల్‌రెడ్డి ఇంటిపై దాడి చేసినట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో ఆదివారం ఉదయం గ్రామంలోని మల్బరీ షెడ్‌లో అనుమానా స్పద స్థితిలో వేణుగోపాల్‌రెడ్డి మృతి చెంది కనిపించడంతో నియోజకవర్గంలో సంచలనంగా మారింది. వేణుగోపాల్‌రెడ్డి శరీర భాగాలపై గాయాలు ఉండడంతో గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న నూజివీడు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నూజివీడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యారంగ బలోపేతానికి కొత్త ప్రభుత్వం సహకరించాలి

**విశాలాంధ్ర - కాకినాడ :** ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి నూతన విద్యాసంస్కరణలు అమలు చేయడం ద్వారా కొలువుదీరనున్న రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కాకినాడ జిల్లా జిల్లా శాఖ ఏకగ్రీవంగా విజ్ఞప్తి చేసినట్లు ఆ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోర్త శ్రీనివాస్, కసుమంచి కాశీ విశ్వనాథ్ తెలిపారు. కాకినాడ ఎస్‌టియు భవన్‌లో ఆదివారం జిల్లా శాఖ ద్వితీయ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మోర్త శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యారంగంలో నూతన సంస్కరణలు చేపట్టాలన్నారు. తెలుగు రాష్ట్రంలో తెలుగు, ఆంగ్ల భాషల్లో బోధన సమాంతరంగా కొనసాగించాలి. 12వ పిఆర్‌సి అమలకు ముందు, ఐఆర్ 30% ప్రకటించాలన్నారు. ఈ సందర్భంగా కుసుమంచి కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ 117వ జీవోను వెంటనే రద్దుచేసి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను కొనసాగించాలన్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసి, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు & మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. గత డిఏ, పిఆర్‌సి బకాయిలు, పిఎఫ్, ఏపీ జి ఎల్ఐ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, నాడు నేడు, వివిధ యాప్‌ల అప్లోడ్ నుండి టీచర్లకు విముక్తి కల్పించాలన్నారు. ఎస్టియు 78వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్టియు వ్యవస్థాపకులు ముగ్ధం మొయినుద్దీన్ మరియు ఈనాడు సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావుకు ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్రానికి పూర్వమే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన సమరంలో బానిస సంకెళ్లను బద్దలుకొట్టి 17 మే 1946న ఆవిర్భవించి, జూన్ 9, 1947వ సంవత్సరం నుండి అధికారిక గుర్తింపు పొందిన తొలి ఉపాధ్యాయ సంఘం రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌టియుఎపి). 1963 నుండి ఏపీ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో వ్యవస్థాపక శాశ్వత సభ్య సంఘం ఎస్‌టియు గత 77 సంవత్సరాలుగా నిరంతరం ఉద్యమ స్ఫూర్తితో ప్రగతి పథంలో పయనిస్తూ నేడు 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎస్టియు భవన్, కాకినాడ నందు నందు ఘనంగా నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా ఎస్‌టియు సీనియర్ నాయకులు పి సుబ్బరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుల అనేక సమస్యల పరిష్కారంలోను మరియు ఉపాధ్యాయులకు వివిధ సౌకర్యాలు కల్పించడంలోనూ ప్రభుత్వంతో పోరాడి సాధించటంలో విశేష కృషి చేయడమైనదిని, పోరాటాలకు త్యాగాలకు పుట్టినిల్లు ఎస్టియు అని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో నిరంతరం శ్రమిస్తూ ముందుంటుందని అన్నారు. ఎస్‌టియు సీనియర్ నాయకులు ఎస్ఎం జానీ మాట్లాడుతూ సంఘం ఉద్యమ నేతలు కీర్తిశేషులు మగ్దుం మొహిద్దీన్, పీవీ రాఘవాచారి, వీణా విజయరామరాజు, పి శ్రీరామమూర్తి తదితరుల త్యాగం మరువలేనిదని కొనియాడటమైనది. క్రమ శిక్షణ కలిగిన కార్యకర్తలుగా పనిచేస్తూ సంఘ పురోభివృద్ధికి పాటుబడాలని కోరడమైనది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి యు శ్రీను, ఆర్థిక కార్యదర్శి శేశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర, జిల్లా మండల నాయకులు పి సుబ్బరాజు ఎస్ఎం జానీ, టి సంపత్ కుమార్, జెకె శేఖర్, నీలం అర్జున్ కుమార్, రామ్ తేజ, డివిఎస్ రాజు, ఎన్ఎస్ఎస్ వెంకటేశ్వరరావు, పాము శ్రీనివాసరావు, పి రామకృష్ణ, రామ రాఘవ, సత్యమూర్తి, ఆదినారాయణమూర్తి, లోవరాజు రాజు, వెంకట్, దడాల సుబ్బారావు, డి కిరణ్మయి, అశ్విని మణిమాల, రాజేశ్వరి, శారద, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మెల్యేను కలిసిన పట్టణవాసులు

**విశాలాంధ్ర - ఏలేశ్వరం :** పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు బొదిరెడ్డి గోపాల కృష్ణ, మూది నారాయణస్వామి ఆధ్వర్యంలో నగర పంచాయతీ పరిధిలో గల 20 వార్డుల నుండి టీడీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి పలువురు ప్రత్తిపాడు నియోజకవర్గ నూతన శాసనసభ్యులు వరపుల సత్యప్రభ రాజాను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు సత్యప్రభ మాట్లాడుతూ ఈ విజయం రాజా అభిమానులకే అంకితమని అన్నారు. వరుపుల రాజా చేసిన ఎనలేని సేవలను గుర్తించి ఆయనను స్మరించుకుంటూ నియోజవర్గంలో అఖండ మెజార్టీతో తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాయుడు చిన్న, పెంద్ర శ్రీను, యండగుండి నాగబాబు, కోణాల వెంకటరమణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కార్మిక సోదరులు, తోట్టి రిక్షా యూనియన్ సభ్యులు, మార్కెట్ జట్ యూనియన్ సభ్యులు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## మురళీకృష్ణ రైస్‌మిల్ స్టాఫ్ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర - ఆలమూరు :** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి, కొత్తపేట నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు సంచలన విజయం సాధించిన సందర్భంగా పెదపళ్ళ మురళీకృష్ణ రైస్ మిల్ స్టాఫ్ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆలమూరులోని పాపారావు నివాసం నుంచి బాణాసంచి కాల్చుతూ పెద్దపళ్ళ మురళీకృష్ణ రైస్ మిల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మురళీకృష్ణ స్టాప్ పాపారావును పూలమాలలతో పుష్పగుచ్ఛాలతో ముంచేత్తారు. ఈ సందర్భంగా స్టాఫ్ ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంతటి ఘనవిజయాన్ని అందించిన నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, మురళీకృష్ణ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు, ఆలమూరు ఆడపడుచులకు, పేరుపేరునా పాపారావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గొప్ప పరిపాలనాధక్షులు నరేంద్ర మోడీ

### బీజేపీ సంమ్యతక్ మంచ్ జాతీయ అధ్యక్షులు పి చిన్న సుబ్బారావు

**విశాలాంధ్ర - కాకినాడ :** గొప్ప పరిపాలనాధక్షులు నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంతమైన భారతీయత, దేశభక్తితో పాటు చిత్తశుద్ధితో సుపరిపాలన అందిస్తున్న పరిపాలన అధ్యక్షుడు నరేంద్ర మోడీ అని భాజపా సంమ్యతక్ మంచ్ జాతీయ అధ్యక్షులు పి చిన్న సుబ్బారావు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభ సంద ర్భాన్ని పురస్కరించుకుని మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ వ్యక్తి త్వం, నాయకత్వం శక్తివంతమైందని అన్నారు. అంతర్జాతీయంగా నరేంద్ర మోడీ హయాంలో భారత దేశం ఆర్జించిన ఖ్యాతి, పేరు ప్రతిష్టలను గుర్తించి దేశ ప్రజలు మూడోసారి ప్రధానిగా మోడీకి బాధ్యతలు అప్పగిం చారని చిన్న సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచ్ జాతీయ కార్యదర్శి పెండం శ్రీదేవి, అడబాల రత్నప్రసాద్, సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బారావు, రాజా, పోతుల సూరిబాబు పాల్గొన్నారు.

## అన్నదాన ట్రస్ట్‌కి బియ్యం వితరణ

**విశాలాంధ్ర - ఐ పోలవరం :** మురమళ్ల శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్‌కి ముమ్మిడివరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండయ్య దంపతులు కొన్ని కిరాణా వస్తువులు ఆదివారం అందజేశారు. వారి వివాహ దినోత్సవం సందర్భంగా స్వామి వారికి అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం వేద ఆశీర్వచనం తీసుకొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన ట్రస్ట్‌కి వంద కేజీలు బియ్యం, పప్పులు, పెరుగు ఆలయ సిబ్బందికి అందజేశారు. ప్రతి రోజు శ్రీ స్వామి వారి ఆలయంలో కల్యాణ భక్తులకు అన్నదానం జరుగుతుంది. వీటిని నిత్యాన్నదానంలో వినియోగించనున్నారు. దాతను ఆలయ కార్యనిర్వాహణాధికారి మాచిరాజు లక్ష్మీ నారాయణ, పలువురు అభినందించారు.

## పెదపూడిలో బీజేపీ సంబరాలు

**విశాలాంధ్ర - పెదపూడి :** మండల కేంద్రమైన పెదపూడిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆది వారం సంబరాలు నిర్వహించారు. నరేంద్ర మోడీ మూడవసారి ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి హరినాధరెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ ప్రధాని మోడీ పాలనలో భారత దేశ ఖ్యాతి విశ్వా వ్యాప్తమైందాన్నారు. కార్యక్రమంలో నాయకులు ఛత్రపతి శివాజీ, టీడీపీ నాయకులు పుట్ట గంగాధర్ చౌదరి, ఆరు మిల్లి అమ్మన్ చౌదరి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**విశాలాంధ్ర - యు కొత్తపల్లి :** కొమరగిరి గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-మిలీనియం బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆది వారం ఘనంగా నిర్వ హించారు. 24 సంవత్సరాల క్రితం తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువుల అడ్రస్సులు సేక రించి ఒకేవేదికపై వారిని ఏకం చేసి వారికి స్వాగతం పలి కారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకరి నొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యో గాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరు వేసుకుంటూ తాము చదువుకున్న పాఠశాల తీపి కబుర్లు, తమ అను బంధాలను స్మరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు, కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు చెప్పు కుంటూ, సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు. పూర్వ విద్యార్థులు అధ్యపకులకు శాలువాలతో, పూలమా లలతో ఘనంగా సన్మానించారు. 24సంవత్సరాల తర్వాత వివిధ ప్రాం తాల్లో స్థిర పడ్డటువంటి మిత్రులందరికీ ఒక దగ్గరికి చేర్చటువంటి ప్రయత్నం చేసిన పూర్వ విద్యార్థులు కాదులూరి సుబ్బలక్ష్మి, కృష్ణవేణి, ప్రకాష్ రెడ్డి, రమణ, అధ్యాపకులతో పాటు పూర్వ విద్యార్థులు శాలు వాతో సన్మానించి అభినం దించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ పాఠశాల అధ్యాపకులను శ్రీదేవి, తిరుమలరావు, గోపాలరావు, గౌరి, శేషగిరిరావు, గురువులను గత 24 సంవత్సరాల క్రితం పదవ తరగతి విద్యను బోధించిన తమను గుర్తు పెట్టుకుని ఆప్యాయంగా ఆహ్వానిం చడం గొప్ప విషయమని అన్నారు. వారి వద్ద క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించిన విద్యార్థులు ప్రస్తుతం ప్రభుత్వ ప్రైవేటు ఇతర బిజినెస్ రంగాలలో స్థిరపడి ఉన్నందున మాకు చాలా ఆనందదాయకముగా ఉన్నదని తెలిపారు

# ఫలించిన సారధి "స్వయంకృషి"

### దేశిరెడ్డి దూకుడుకి బ్రేకులు..,..

**విశాలాంధ్ర - చాట్రాయి :** అపారమైన రాజకీయ అనుభవజ్ఞుడైన బలహీన వర్గాలకు చెందిన కొలుసు పార్థసారథి "స్వయం కృషి "ఫలించిందని వైసిపి కంచుకోటలను బద్దలుకొట్టి సరికొత్త చరిత్రను సృష్టించారని పలువురు కొనియాడుతున్నారు. ఏలూరు జిల్లాలోని నూజివీడు నియోజకవర్గంలో జనాభాలో బలహీన వర్గాలలో యాదవ సామాజిక తరగతి అత్యదికంగా వుండటంతో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గడచిన రెండుసార్లుగా కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన ముద్రబోయిన వెంకటేశ్వరరావుకు జనాభా ప్రాతిపదికన సీటు కేటాయించగా రెండుసార్లు కూడా ఓటమి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పార్టీని సమన్వయం చేయడంలో ఆయన విఫలమయ్యారు. సోషల్ మీడియా విభాగంలో ముద్రబోయిన అనుచరులు పార్టీ లో మరో ముఖ్య నాయకుడిపై పై విచక్షణారహితంగా పోస్టు ట్రోల్ చేయడం వల్ల ఏర్పడిన వివాదం చిలికి చిలికి గాలి వానగా మారడంతో వైసిపి లో పెనమలూరు శాసనసభ్యుడిగా వున్న సారది మాజీ మంత్రిగా అనుభవజ్ఞుడైన నాయకుడిగా వుండటంతో యాదవ సామాజిక తరగతికి చెందిన పార్థసారథికి నూజివీడు కేటాయించిన విషయం తెలిసినదే. కేవలం ఎన్నికలకు ముందు అతికొద్ది నెలలు ముందు నియోజకవర్గంలో కాలుమోపిన సారధి తాను మంత్రిగా పనిచేసిన కాలంలో ఉన్న పాత పని చేస్తూ అందరిని స్వయంగా ఫోన్లు చేసి రహస్యంగా కలుసుకొని చాపకింద నీరులా విస్తరించారని పలువురు అంటున్నారు. గత కొన్ని దశాబ్దాల నుండి కాంగ్రెస్ పార్టీకి ఆ తరువాత వైయస్సార్ పార్టీకి కంచుకోట లాంటి చాట్రాయి మండలాన్ని బద్దలు కొట్టారని పలువురు అంటున్నారు. ముఖ్యంగా చాట్రాయి మండలంలోని 18 గ్రామాలలో వైసీపీలో ఉన్న సీనియర్ నాయకుడు దేశి రెడ్డి రాఘవరెడ్డి ఏక నాయకత్వంగా సుమారు 50 ఏళ్లుగా పని చేస్తున్న చరిత్ర ఉంది. దేశి రెడ్డి రాఘవరెడ్డి మాటే వేద వాక్కుగా నడిచే మూడు గ్రామాలైన బూరు గూడెం పోతనపల్లి పర్వతాపురం గ్రామాలలో సారధి తన ముద్రలు వేయడం ఒక చరిత్రని చెప్పక తప్పదు. సుదీర్ఘ కాలంగా పంచాయతీ ఎన్నికలలో కూడా తెలుగుదేశం పార్టీ నుంచి నామమాత్రమైన పోటీ లేని పరిస్థితి అభ్యర్థులను నిలబెట్టలేని పరిస్థితి వున్న మాట నగ్నసత్యం .2004 సాధారణ ఎన్నికలలో పోతనపల్లి లో పోలింగ్ బూత్ వద్ద తుపాకీ కాల్పులు జరిగిన సందర్భంలో కూడా రాని మార్పు ప్రస్తుత ఎన్నికల్లో రావడం కేవలం సారధి యొక్క వ్యక్తిగతమైనటువంటి వ్యూహమే కారణమని పలువురంటున్నారు. ఒక మాజీ మంత్రి హోదాలో ఉండి ముక్కూ ముఖం తెలియని మనుషులకు వారు ఎంత చిన్న కార్యకర్తలైనా పెద్ద కార్యకర్తలైనా వైసీపీలో ఉన్న అసంతృప్తి వాదులను అనేక మందిని పరోక్షంగా తన వైపుకు తిప్పుకోగలిగారని పలువురు అంటున్నారు. ఆ మూడు గ్రామాలలో దేశి రెడ్డి దూకుడు నిలవరించి వైసిపి మెజారిటీని గణనీయంగా నిలవరించారు. గతం కన్నా తెలుగుదేశం పార్టీ మూడు గ్రామాల మీద కొత్తగా 550 పైగా ఓట్లను సాధించగలిగింది. పోతనపల్లి పోలింగ్ బూత్ లో వైసీపీ నుంచి బయటకు వచ్చిన సామాన్య దళిత కార్యకర్త తుమ్మలపల్లి సుధాకర్ రాఘవరెడ్డిని ఎదిరించి మాట్లాడటం ఒక చరిత్ర అని చెప్పాలి. వైసీపీ మెజారిటీ నాలుగు గ్రామాలకే పరిమితమైంది. పద్నాలుగు గ్రామాలలో కూడా ఓట్లు దగ్గర నుండి రెండు ఓట్లు దగ్గర నుంచి అత్యధికంగా మండల కేంద్రమయిన చాట్రాయిలో 383 ఓట్లు సాధించారు. ఈ విధంగా మండలంలో వైసీపీ పై 1127 ఓట్లు ఆధిక్యతను సంపాదించి చాట్రాయి మండలం పై సారధి ముద్ర వేశారు. ముఠా కుమ్ములాటలతో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను కేవలం వారి గ్రామాలకే పరిమితం చేశారు. ఎంత పెద్ద నాయకులైనా సరే సారధి గీసిన గీటు మీదే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. సర్వాంతర్య మీ గా సారధి గా వ్యవహరించారు. ఎన్నికళ్ళ వేళ్ళ మండల పార్టీ అధ్యక్షురాలుగా మరోసారి బాధ్యత తీసుకున్న దివంగత నేత బొట్టు విజయ్ చౌదరి సతీ మణి బొట్టు వరలక్ష్మి రాత్రింబవళ్లు సారధి సభలకు హాజరై తన వంతు సహకారాన్ని అందించారు. పార్టీ విజయం కోసం గ్రామస్థాయి కార్య కర్తల దగ్గర నుండి పెద్ద నాయకులు వరకు ముఠాలు లేకుండా పని చేయించిన ఘనత సారధి కే దక్కింది. ప్రతి ఒక్కరికి నేనున్నానంటూ విశ్వాసం కల్పించారు. మీకు ఏ అవసరం వచ్చినా స్వయంగా వచ్చి అర్ధ రాత్రి వేళైనా నా తలుపు తట్టవచ్చని భరోసా ఇచ్చారు. పెద్ద పాలేరు లో పనిచేస్తానని నమ్మించి విజయం సాధించారని పలువురు అంటున్నారు.

# వైసీపీ పరాజయంతో కుదేలైన నాయకులు, కార్యకర్తలు

- దిక్కు తోచని పరిస్థితుల్లో వైసీపీపార్టీ
- ఊర్లు వదిలిపోతున్న నాయకులు
- ఇళ్ల నుంచి బయటకు రాలేక మరికొందరు
- కిందిస్థాయి క్యాడర్ అంతా అయోమయం

**విశాలాంధ్ర - లింగపాలెం :** వైసీపీ ఘోర పరాజయంతో ఈ పార్టీ నాయకులు కోలుకోలేకపోతున్నారు. భారీ మొత్తంలో బెట్టింగులు కాసి కుదేలయ్యారు. రాజకీయ చైతన్యం కలిగిన చింతలపూడి నియోజక వర్గంలో వైసీపీ పరాజయం చెందటంతో ఈపార్టీ అభిమానులు, కార్య కర్తలు, నాయకులు అయోమయంలో ఉన్నారు. ఈపార్టీలో ఉంటే తమ పరిస్థితి ఏంటి అనే ప్రశ్నతో తల మునకలు అవుతున్నారు. రాష్ట్రవ్యా ప్తంగా పార్టీ ఘోర పరాజయాన్ని నియోజవర్గ నాయకులు జీర్ణించుకోలేక అయ్యోమయానికి గురవుతున్నారు. పార్టీ పరాజయం కావడంతో దీనిపై పందాలు కాసిన వారంతా కుదేలయ్యారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చి న కూటమి పార్టీ ఎన్నికలకు ముందే హెచ్చు పందాలు ఇస్తామంటూ కవ్వించటం జరిగింది. అయినప్పటికీ చాలామంది పందాలు కాసేం దుకు సుముకత చూపలేదు. ఇటువంటి సమయంలో పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పోలింగ్ జరిగాక గెలుపు పై ధీమా వ్యక్తం చేయటంతో పెద్ద మొత్తంలో బెట్టింగులు కాసాం అని దీనివల్ల ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయామంటూ కుమిలిపోతున్నారు.

చింతలపూడి దెందులూరు, నూజివీడు, సరిహద్దు నియోజకవర్గాలు కావడంతో ఈమూడు నియోజక వర్గాలలో పెద్ద ఎత్తున బెట్టింగులు కాశారు. అనేకమంది నాయకులు పార్టీ పరాజయం చెందటంతో భూముల అమ్మి డబ్బులు ముట్ట చెబు తున్నారు. కొందరైతే నగలు తనఖా పెట్టి డబ్బు చెల్లిస్తున్నారు. రుణాలు తీసుకొని బెట్టింగులు కాశారు.తామంతా పార్టీ అధినాయకుడు తీరు వల్ల తీవ్రంగా నష్టపోయామని తమకు అండ, దిక్కు లేకుండా ఉందని ఆవే దన, ఆందోళన చెందుతున్నారు. తమకు జరిగిన నష్టం తీర్చలేనిదని దీనంతటికీ పార్టీ నాయకత్వమే కారణమంటూ ఆరోపిస్తున్నారు. తమను ఆదుకునేది ఎవరు అంటూ ప్రశ్నిస్తున్నారు. అనేకమంది నాయకులు గ్రామాలు వదిలి వేరే రాష్ట్రాలకు వెళ్ళిపోతున్నారు. నాయకులు ఊర్లు వదిలి వెళ్ళటం, మరి కొందరు నాయకులు ఇళ్ల నుంచి బయటకు రాక పోవడంతో పార్టీని నమ్ముకొన్న కింద స్థాయి క్యాడర్ భయాందోళనతో గడుపుతున్నారు. గ్రామాలలో అనేక సంఘటనలు జరుగుతున్నా వైసిపి నాయకులు అండగా నిలిచే పరిస్థితిలో కనిపించడం లేదని కిందిస్థాయి క్యాడర్ ఆందోళనతో ఉన్నారు.

ఎన్నికలలో ఒక పార్టీ గెలవడం మరో పార్టీ పరాజయం చెందటం సహజంగా జరుగుతుండే పరిణామాలే. ప్రస్తుతం ప్రశాంతతకు విరుద్ధంగా కొన్ని పరిణామాలు చోటు చేసుకో వటంపై ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. ప్రశాంతమైన పరిస్థి తులను కల్పించేందుకు గ్రామాలలో ప్రజలు ప్రశాంతంగా ఉండేందుకు నాయకులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఎన్నికలలో డబ్బు పోగొట్టుకొని అండ పోగొట్టుకున్న తమ పరిస్థితి ఏంటని వైసీపీకి చెందినవారు ఈ పార్టీ అధిష్టానాన్ని ప్రశ్నిస్తున్నారు. వీరి ప్రశ్నకు పార్టీ అధిష్టానమే సమాధానం చెప్పాల్సి ఉందని విశ్లేషకులు అంటున్నారు.

## మండవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం....

**విశాలాంధ్ర - మండవల్లి :** మండవల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 సం.లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 34 ఏళ్ల తర్వాత ఒకచోట చేరిన అపూర్వ సంఘటన చోటుచేసుకుంది.ఆదివారం మండవల్లి హైస్కూల్లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఉత్సాహంగా జరిగింది. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆనాటి జ్ఞాపకాలను తలుచుకుంటూ ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకొని ఆప్యాయతగా పలకరించుకుంటూ, ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాల నుంచి ప్రస్తుతం తాము చేస్తున్న వృత్తి, వ్యాపార, ఉద్యోగ, ఉపాధి వివిధ రంగాలలో కొనసాగించటంపై ముచ్చటించుకున్నారు. కుటుబ యోగ క్షేమాలను పరస్పరం పంచుకున్నారు 34 ఏళ్ల తర్వాత ఒకచోట చేరటంతో ఒకరి కుటుంబాలను ఒకరు పరిచయం చేసుకున్నారు. అందరి చిరునామాలు సేకరించి కలుసు కోవటానికి కృషి చేసిన గోల్కొండ గోపి, బండి నాగేశ్వరరావు, ఎర్రబోతు శ్రీనివాసరావు, కాంద్రుచెల్లమ్మ, గుడివాడ రాజేశ్వరిలను సన్మానించి అభినందించారు. ఆనాటి గురువులు డ్రాయింగ్ టీచర్ ఎల్.ఎస్.భాస్కర రావు, హిందీ టీచర్ జానకిరామయ్య, తెలుగు టీచర్ ఏకే.మహాలక్ష్మి, ల్యాబ్ అసిస్టెంట్ అట్లూరి వెంకటేశ్వర రావులను సన్మానించారు. ఈ బ్యాచ్లో స్కూల్లో ఫస్ట్‌లో ఉన్న మేడేపల్లి వరదానం సైంటిస్ట్‌గా, సంతానం ఇంజనీర్‌గా చిరంజీవి రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో స్థిరపడగా పలువురు రెవెన్యూ, పోలీస్, లెక్చరర్లు, ఉపా ద్యాయులు, వ్యాపారులుగా ఉద్యోగస్తులకు పోటీగా బాగాసెటిల్ అయినట్లు పలువురు పేర్కొన్నారు. అప్పటి ఉపాధ్యాయులు ఫౌండేషన్ వల్లే బాగా స్థిరపడ్డామని, మా పిల్లలను కూడా చదివించుకోగలుగుతున్నామని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి గోట్రు ప్రకాశం వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## సద్గురు సాయినాథ 13వ వార్షికోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర - ముమ్మిడివరం :** ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధి బస్టాండ్ సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ సద్గురు సాయినాథ స్వామి వారి ఆలయ 13వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు.

## ట్రాక్టర్ బోల్తా పడి ఒకరి మృతి

**విశాలాంధ్ర-తిరువూరు:** బీసీ హాస్టల్ సమీప ఎన్ఎస్‌పి కాలవ శివారులో ఆదివారం ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి కొమిరెడ్డిపల్లి గ్రామ శివారు గొల్లగూడెం గ్రామానికి చెందిన బట్టు శ్రీను మృతి చెందారు. పోస్టుమార్టం నిమిత్తం ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. సంఘటనపై తిరువూరు ఎస్సై కేవీవీ సత్యనారాయణ దర్యాప్తు చేపట్టారు.

## శ్రీ తిరుపతమ్మను దర్శించుకున్న జడ్జి

**విశాలాంధ్ర - పెనుగంచి ప్రోలు :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని ఉమ్మడి కృష్ణా జిల్లాల జడ్జి సారిక అరుణ, జగ్గయ్యపేట జూనియర్ సివిల్ జడ్జ్ కే శ్రావణి ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనం అమ్మవారి స్వామివారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## స్వామి వారిని దర్శించుకున్న మండలి కుటుంబ సభ్యులు

**విశాలాంధ్ర-అవనిగడ్డ :** ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కుటుంబ సమేతంగా ద్వారకా తిరుమల పుణ్యక్షేత్రం లోని వెంక టేశ్వర స్వామి వారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం స్వామి వారిని దర్శించుకోగా మండలి కుటుంబ సభ్యులను దేవా దాయ ధర్మాదాయ శాఖ అధికారులు వేద పండితులు ఘనంగా స్వాగతం పలికి వేదమంత్రోచ్ఛారణలతో ఆశీసులు అందించి స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి వారి చిత్రపటం, ప్రసాదం బహుకరించారు. మండలి బుద్ధప్రసాద్ సతీమణి విజయలక్ష్మీ, కుమారుడు రాజా, కోడలు సాయి సుప్రియ, పెద్ద కుమార్తె కృష్ణ ప్రభ, అల్లుడు శీలం అశ్విని కుమార్, మనవరాలు అక్షర స్వామి ఉన్నారు.

## మీడియా రంగానికి రామోజీ ఆదర్శం

**విశాలాంధ్ర-అవనిగడ్డ :** బహుముఖ ప్రజ్ఞశాలి, ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావ్ పత్రికా రంగానికే ఆదర్శం అని పలువురు పేర్కో న్నారు. ఆదివారం తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రామోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. తెలుగు నాట తొలిసారి 24 గంటల వార్త స్రవంతికి శ్రీకారం చుట్టింది రామోజీరావ్ అని, పాత్రికేయులు, మిడియా రంగానికి ఆయన సేవలను కొనియాడుతూ పత్రికా రంగంలో నూతన వరవడిని సృష్టించారని, తెలుగు భాషాభివృద్ధికి, సిని రంగానికి రామోజీరావ్ చేసిన విశేష సేవలను కొనియాడారు. తెలుగు పాత్రికేయాన్ని వ్యవహారిక బాట పట్టించిన భాషా సంస్కర్త అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి అమరావతి పేరు సూచించారని, చేసే పనిని ప్రేమించే రామోజీరావ్ నేటి యువతరానికి ఆదర్శం అని, రామోజీ ఫిల్మ్ సిటీ ద్వారా చలన చిత్ర రంగానికి ఒక చక్కని వేదికను ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు మెండు లక్ష్మణరావు, కర్రా సుధాకర్, బచ్చు రఘునాద్, విశ్వనాధపల్లి వెంకట స్వామి, గుంటూరు వినయ్, మండలి రాంమోహన్‌రావు, బచ్చు మురళి, సనకా బసవయ్య, పులిగడ్డ నాంచారయ్య, లింగం బాబూరావు, కంచర్ల ఆనంద్, నాగిడి రాంబాబు పాల్గొన్నారు.

## కళారంగానికి టీడీపీ పెద్దపీట: యలవర్తి

**విశాలాంధ్ర - గుడివాడ :** కళారంగానికి పెద్ద పీఠ వేసి గతంలో చంద్రబాబు అధికారంలో ఉండగా గుడివాడ కళాకారులకు ప్రభుత్వం ద్వార నాటకులు చే యించి వారికి రూ.5లక్షలు అం దించిన ఘనత టిడిపికే దక్కుతుం దని మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. అదివారం స్థానిక నీలామహాల్ రోడ్డులోని కళాకారుల సంఘం కార్యాలయంలో టిడిపి ఘనం విజయ సాధించినందుకు, పేద కళాకారులకు రూ.1000 చొప్పన అందించేందుకు ముందుకు విచ్చన ఉపా ధ్యాయుడు శీరం శ్రీనివాసరావును సత్కరించే కార్యక్రమాన్ని సంఘం గౌవర అధ్యక్షుడు నెరుసు చింతయ్య అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న యలవర్తి శ్రీనివాసరావు శీరం శ్రీనివాసరావును దుశ్శాలువతో సత్కరించి, పేద కళాకారుల ఫించను అందజేశారు. ఈ సందర్భంగా యలవర్తి మాట్లాడుతూ కళాకారులు కళకళాడితే అ ప్రాంతం సుభీక్షంగా ఉంటుందన్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉండగా కళాకారుల సంక్షేమ కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించి అదుకోవడం జరిగిందన్నారు. గుడివాడ నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిగా 53వేల మెజార్టీతో గెలుపొందిన వెనిగండ్ల రాము సహకరంతో కళాకారుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గరావు, గోకరకొండ బలరామ్, టిడిపి నాయకులు కొలుసు రాజా, సంఘ అధ్యక్షుడు కొడాలి రాజా, కార్యదర్శి గాజులపల్లి కొండయ్య, ట్రజరీ కోటేశ్వరి, గౌవర ఉపాధ్యకుడు పి.స్వామిదాసు, నాయకులు శివాజీ, బి. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.